పిల్లల నవల

# 'ఉనిమా' లోకంలో

పి.యస్.యస్.ఎన్. మూర్తి



చినుకు

# ‘ఉనిమా’ లోకంలో

**అక్కడ :**

“శ్రీ కాంతి పథం నా పయనం...
సకల నిగమాగమ సన్నుత
సనక సనందాది ప్రార్థిత
శ్రీ ఉనిమా దేవా!”

అని ఉనిమా లోకంలో బృందగానం శ్రావ్యంగా వినవస్తోంది. బ్రహ్మగారి అంతరాలయం. అక్కడ బ్రహ్మదేవుడు మాత్రం అనేక జీవరాసులని సృష్టించే పనిలో వున్నాడు. ఆయన ముందు మట్టితో తయారు చేసిన వేల జీవరాసుల నమూనాలు ప్రాణం పోసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. బ్రహ్మగారు మాత్రం తన ‘గణగుణ’ యంత్రం (కంప్యూటర్) మీద ఆ జీవాల పాపపుణ్యాల బట్టి వాటి వాటి ఆయుర్దాయం లెక్క వేస్తున్నాడు. దాని ఆధారంగా ఆ నమూనాల్లో ప్రాణం, వాయువులు నింపి భూలోకానికి పంపిస్తున్నాడు.

ఒక పక్క ఆయన యోగనిద్ర సమయం ముంచుకు వస్తోంది. కునికి పాట్లు పడుతున్నాడు. పూర్తి చెయ్యాల్సిన సృష్టి ఇంకా మిగిలిపోయింది. బ్రహ్మదేవుడు పని వేగం పెంచాడు. గణనయంత్రం తెరమీద అంకెలు చకచకా మారుతున్నాయి.

అప్పుడే ఒక పొరపాటు జరిగింది. నిద్రభారంలో ఉన్న ఆయన చేతికి రెండు మానవ నమూనాలు ఒకేసారి అందేయి. అలా ఒక్క ప్రాణి ఆయువును ఆ రెండింటిలో కొంచెం హెచ్చుతగ్గులుగా నింపాడు.

బ్రహ్మగారు జరిగిన పొరపాటు గమనించ కుండానే యోగనిద్రలోకి జారుకున్నారు.

ప్రాణం పొందిన ఆ జీవులు భూలోకంలో అన్న దమ్ములుగా పుట్టాయి. కాని వాటి ఆయుర్దాయం త్వరగా తీరి పోయి ఇప్పుడు ఉనిమాలోకం చేరడం తో కథ అడ్డం తిరిగింది. వారిలో ఒక సోదరుడు చెప్పిన కథ.




**జరిగినది:**

## 1

ఏమయిందో ఎలా చెప్పాలో నాకు తెలియటం లేదు. అప్పుడు నాకు ఎవరూ కనపడటం లేదు. మసక మసకగా ఉంది అంతా. ఎక్కడో ప్రొద్దుటి వెలుగు దూరంగా!...అలాగని వెలుతురుగా లేదు. నిస్సహాయంగా పడి ఉన్న నాలోంచి నాకే ఏదో తెల్లగా పైకి లేవడం నా తెరిచి ఉన్న కళ్లకి కనపడుతోంది. నా చెయ్యి నేను కదల్చలేక

పోతున్నాను. నాకు నేనే కదల లేక పోతున్నాను. నేను లేనని అనిపిస్తోంది. లేక పోవడమంటే...ఎవరూ లేకపోవడమే. నేను అందర్నీ వదిలేసిన రోజు...అందరూ నన్ను వదిలేసిన ఆ రోజు...ఒక్క నా తమ్ముడు రాజు మాత్రం నాతోనే ఉన్నాడు.

అక్కడ ఉదయం, ఉదయంలాగ లేదు. రాత్రి చీకటిగా లేదు! ఏంటిరా ఇట్లా వుంది అని చుట్టూ కలియచూస్తే, దూది పింజెల్లా మేఘాలు ఎగురుతూ పైకి పోతున్నట్లు, చుట్టూ నీటి ఆవిరి, పొగ క్రమ్ముకున్నట్లు ఉంది. అందులో మధ్యలోనుంచి విచిత్ర వేషధారణతో వున్న మనుషుల్లాంటి జనాలు వడివడిగా వారి వారి పనుల్లో తల మునకలుగా కనబడ్డారు.

ఒక పనివాడు బల్లలు, కుర్చీలు సర్దుతూ ఉన్నాడు. ఒక పనివాడు ఒక బల్లనుంచి మరో బల్లకు, పుస్తకాల్లా అనిపించే పెద్దపెద్ద రికార్డులు మోసుకెళ్తున్నాడు. ఒక కుర్చీలో కూర్చున్న ఆయన కొంతమందికి రకరకాల ఆజ్ఞలు జారీ చేస్తున్నాడు. ఒకడు వరుసలో వస్తున్న జనాలు అనిపించే వాళ్ళని నియంత్రిస్తున్నాడు. నాకిదంతా ఒక కార్యాలయం వాతావరణాన్ని తలపిస్తోంది. 'ముందుకు కదలండి' అని అరుస్తున్నాడు ఆ వరుసని నియంత్రిస్తున్న పనివాడు.

'ఏ 567, ఏ 568...' బల్లముందు కూర్చున్న అచ్చుమచ్చు నాలాగే ఉన్న ఆకారం చెబుతుంటే, ఇంకో ఆకారం వ్రాస్తూ ఉంది. నేనున్న వరుసలోని జనాల లాగ అనిపించే 'అవ్యక్త వ్యక్తులు' తోకలాడించుకుంటూ కదులుతున్నారు. మనుష్యులు లాగ అనిపిస్తూ, మనుషులుకాని వాళ్ళకి నేను ఆ పేరు పెట్టాను! మెరుస్తున్న కళ్ళు, రెండు పొడుగైన చెవులు, పెద్దతోక, మిగతా శరీరం అంతా తెల్లగా ఉంది కదులుతుంటే శరీరంలో ఎముకే లేనట్లు ఎటుకావాలంటే

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Unima+Lokamlo](http://kinige.com/book/Unima+Lokamlo)**

* * *